


రేడియో సిలోన్ నుండి 'లత' కంఠం మృదుమధురంగా వినిపిస్తోంది. కాని మనసు పాట మీద నిలవడంలేదు. ట్రాన్సిస్టరు నోరునొక్కి చదువుదామని పుస్తకం తీశాడు. పేజీలు తిరుగుతున్నా పేజీలలోని విషయం తలకెక్కడంలేదు. విసుగ్గా పుస్తకం టేబుల్‌మీద పారవేసి కుర్చీని వెనక్కి తన్ని లేచాడు రవి. చేతికందిన పేంటు, షర్టు వేసుకుని కేంటీన్‌కి వెళ్లాడు. ఒక మూలగా కూర్చొని ఆలోచనల్లో మునిగి పోయాడు. "మాధవి పిలిచినా పలకకుండా ఎందుకు వెళ్ళిపోయింది? తనేదయినా పొరపాటుగా మాట్లాడాడా? లేక పొరపాటుగా ప్రవర్తించాడా? తనకు తెల్సినంతవరకూ అలాటిదేది జరగలేదు. మరి మాధవి ఎందుకలా ప్రవర్తించింది. జవాబురాని ప్రశ్న!"

"ఏంకావాలిసార్?" సర్వరు ప్రశ్నకు తలెత్తి చూసాడు. "కాఫీ" ముక్తసరిగా ఆర్డరిచ్చి ఆలోచనలోకి దిగజారాడు. అసలు తనకి మాధవితోటి పరిచయమే వింతగా జరిగింది. కాలేజీ బ్యూటీ మాధవి వైజయంతిమాల అని నిక్‌నేమ్ పడిసిన మాధవి. తన చుట్టూ తిరుగుతూ తన చెలిమి వాంఛించే వారికి దూరంగా ఉండే మాధవి ఆరోజున కేంటీన్ దగ్గర తనంత తానే పలకరించింది "రండి రవి గారూ! కాఫీ త్రాగుదాము" నిపిలిచింది. తాను ఏమనలేక ఆమెను అనుసరించాడు. ఆమె రెండు కాఫీలకి ఆర్డరిచ్చి "రవిగారూ మొన్న డిబేట్‌లో మీరు 'స్త్రీస్వాతంత్ర్యం'మీదచాలా చక్కగా మాట్లాడారు. నేను అదేటాపిక్ ఆధారంగా ఒక కథ వ్రాసి కాలేజీ మేగజైన్‌కి ఇద్దామనుకుంటున్నాను. మీరు శ్రమ అనుకోకపోతే ఆ విషయం గురించిన వివరాలు వ్రాసి ఇవ్వండి" అని అడిగింది. ఆమె చొరవకు తెల్లబోతూ, తాను "అలాగేనండి రేపు యిస్తాను" అన్నాడు. "ఐతే లైబ్రరీకి రేపు నాలుగు గంటలకి తెస్తారుగా". తన సమాధానం కోసం ఎదురుచూడకుండా వెళ్ళిపోయింది. అన్న ప్రకారం. ఆ మర్నాడు తాను స్త్రీ స్వాతంత్ర్యం మీద విపులంగా వ్రాసిన వ్యాసం ఆమెకు లైబ్రరీలో ఇచ్చాడు. ఆమె "థాంక్స్" అని వెళ్ళిపోయింది తిరిగి వారం రోజుల తర్వాత ఆమె కేంటీన్‌లో కనపడి, "రవిగారూ ఇదిగో నేను వ్రాసిన కథ. చదివి మీ అభిప్రాయం చెప్పండి. ఇదే నా మొదటి ప్రయత్నం. ఎంతవరకు ఫలించిందో చెప్పండి" అని కాగితాల కట్ట ఒకటి తీసి ఇచ్చి వెళ్ళిపోయింది,

"ఏం గురూ? మన వైజయంతిమాల ఏమిటి నీతో ఇంత బాగా మాట్లాడుతూంది. అదృష్టవంతుడివిలే"!" వెనక్కి తిరిగి చూశాడు. గిరి, రాజు, శాస్త్రి కనిపించారు.


"ఇంక వాడికి మన మొహముకు కనిపిస్తామురా" శాస్త్రి వెకిలి నవ్వు.

"బంగారు చేపని పట్టాడురా! పార్టీ అడగండి. పార్టీ గురూ!" రాజు అసూయమాటలు. తనకి వాళ్ళ మాటలు వింటుంటే వంటికి కారం రాసుకున్నట్లు ఉంది.

"అబ్బ ఏం మనుషులు వాళ్ళు" అనిపించింది

లాటరీ టిక్కెట్లపై మోజు

లాటరీఫలితాలను చూచుకుంటున్న రిక్షావాలా




—ఫొటో : వై. చంద్రం - హైద్రాబాద్.

జేబులో చెయ్యిపెట్టి చేతికందిన ఐదు రూపాయల నోటు తీసి తిరిగి చేతిలో పెడుతూ మీయిష్టంవచ్చినట్లు ఏడవండి అని బయటకు నడిచాడు."

"కాఫీ సార్" సర్వరు మాటలకి ఈలోకంలో పడ్డాడు రవి కాఫీ త్రాగి బిల్లు చెల్లించి తిరిగి రూముకు వచ్చాడు. తలుపు బిగించి పడుకున్నాడు. కాని ఆలోచనలు వదలలేదు. ఆరోజు తాను ఆమె వ్రాసిన కథ చదివాడు. నిజంగా ఎంతో బావుంది. అది ఆమె ప్రథమ రచన అంటే నమ్మలేక పోయాడు. అందులో ఆమె వెలిబుచ్చిన భావాలు తనకెంతో నచ్చాయి. అవిషయమే ఆ మర్నాడు ఆమెతో చెప్పాడు. ఆమె నవ్వి "మొహమాటానికి అలా అంటున్నారు.కాకపోతే అందులో మెచ్చుకో దగ్గది ఏముంది?" అంది. తనూ నవ్వి "అయితే నన్నడగకుండా ఉండవలసింది" అన్నాడు. ఆమె నవ్వి వెళ్ళిపోయింది.

అలా ప్రారంభమైన పరిచయం స్నేహంగా మారింది. ఇద్దరూ కల్సుకున్నపుడు అనేక రకములయిన విషయాలు గురించి మాట్లాడుకునేవారు. వారి మాటలు ఏనాడూ హద్దు మీరలేదు, కనీసం కుటుంబ విషయాల వరకయినా వారి సంభాషణ వెళ్ళలేదు. సంబోధన 'మీరు' దాటలేదు. కాని తను ఈలోపున గిరి, శాస్త్రి, రాజు వగైరాల వ్యంగ్యోక్తులు అనేకం వినవలసి వచ్చేది. వాళ్ళంటే చెప్పలేని అసహ్యం కలిగింది. కాని ఆమాట నిష్కర్షగా చెప్పలేకపోయాడు. తనకు, ఆమెకు ఉన్న స్నేహానికి వారు రకరకాలుగా రంగులు వేసి ప్రచారం సాగించారు. అందులో తనపట్ల అసూయే ఎక్కువపాళ్ళు ఉంది. ఈ స్నేహం మానుకోవటమే మంచి దనిపించింది. అమాటే ఆమెతో అన్నాడు. దానికి ఆమె "రవిగారూ! మన మధ్య నున్నది పవిత్రమైన స్నేహం. దానికి నేను విలువనిస్తాను. ఒక్క మా నాన్నగారి మాటతప్పా, మరి దేనికీ విలువ యివ్వను. కుక్కలు మొరుగుతున్నాయని ఏనుగులు నడవటం మానివేస్తాయా? మీ కింతవరకూ చెప్పలేదు. ఇదే విషయాన్ని గిరిజ, శ్యామల, రాధ నన్నెన్నో సార్లు అడిగారు. ఎగతాళిగా మాట్లాడారు. కాని నేను పట్టించుకోలేదు. విషయం తేలిగ్గా తీసుకోండి" అని నవ్వేసింది. అమేనా! తాను పలుకరించినా పలుకకుండా వెళ్ళిపోయిన మాధవి. ఏం జరిగింది? అసలెందు కామె అలా ప్రవర్తించింది? కనీసం "రవిగారు. మీరు నాతో మాట్లాడకండి" అని అని వుంటే తాను ఎంత జాగ్రత్తగా వుండివుండేవాడు. అబ్బ తల పగిలిపోతోంది.

అర్థంలేని ఆలోచనలతో రోజు గడిచిపోయింది. మర్నాడు లేచేసరికి పొద్దుపోయింది. బద్ధకంగా లేచి అద్దంలో మొహం చూసుకున్నాడు. కళ్ళు ఎరుపెక్కి ఉన్నాయి. లేచి మొహం కడిగి కాఫీ త్రాగి రూముకువచ్చాడు. పోస్టుమేన్ కవరు ఒకటి పడవేసి వెళ్ళిపోయాడు.

లెటరుమీద రైటింగ్ మాధవిది. సందేహం లేదు ఆమెదే! కవరు చించాడు.

"స్నేహమూర్తులైన రవిగారికి,

మాధవి క్షమించ ప్రార్థన. బహుశ నిన్నటి ప్రవర్తనకు బాధపడివుంటారు. అది సహజమే! కాని ఏపరిస్థితిలో నేను అలా ప్రవర్తించానో తెలిస్తే మీరు నన్ను తప్పక క్షమిస్తారు. నాది మీది మంచి మనసులే. మనమధ్య నున్నది పవిత్ర స్నేహమే! కాని అది పరులకు మరొకరకంగా కనిపిస్తోంది. మీరు యిదివరకే హెచ్చరించారు. కాని నేను లక్ష్యపెట్టలేదు. దీనిలో కొన్ని ఉత్తరాలు కాపీచేస్తున్నాను. చూడండి. నన్ను క్షమించండి.

ఉత్తరాలు వరుసగా వ్రాయబడి ఉన్నాయి, చదవడం మొదలుపెట్టాడు.

డియర్ మధూ!

రేపు సాయంకాలం బీచ్‌కిరా! రాక తప్పదు. రాకుండా వుంటే నీకు రవికి మధ్యనున్న సంబంధం మీ నాన్నగార్కి తెలియజేస్తాను, మరచిపోవుగా!

ముద్దులతో

సి

......

మధూ డియర్!

రమ్మన్న ప్రకారం బీచ్‌కిరాలేదు సరే, ఈసారికి క్షమిస్తున్నాను. శనివారం సాయంకాలం వెంకటేశ్వరస్వామి కోవెల వద్దకు రా! ఈ సారి రాకపోతే

(మిగతా 24 వ పేజీలో)

# స్నేహానికి సంకెళ్ళు

(21 వ పేజీ తరువాయి)

పరిస్థితులు విషమంగా వుంటాయి, డార్లింగ్ వస్తావు కదూ!

వైజయంతీ!

నన్ను లక్ష్యపెట్టడంలేదు, నిన్ను రెండుసార్లు క్షమించాను, ఇక ఆఖరి అవకాశం ఇస్తున్నాను, ఒక్కసారి నన్ను తృప్తి పరచు. ఇకనీజోలికికాని రవి జోలికి రాను. ఈ లెటరు నిర్లక్ష్యం చేస్తే అనుభవిస్తావు. రేపు ప్రభాత్ టాకీస్‌కి రా.

ముద్దులతో,
పి

.........

రవిగారూ, ఈ లెటర్లు చదివారుకదూ, ఆ వ్యక్తి ఎవరో తెల్సుకోవాలను కున్నాను. ప్రభాత్ టాకీస్‌కి వెళ్ళాను, అక్కడ కనిపించింది శాస్త్రి! రెండు టిక్కెట్లు తీసుకున్నాడు, మౌనంగా అతనితో హాలులోకి వెళ్ళాను. హాలులో వెకిలిచేష్టలు చెయ్యబోయాడు, చెంప పగులగొట్టి ఇంటికి వచ్చివేశాను. ఈ విషయాలేమీ మీకు చెప్పలేదు. మీ మంచి మనసును బాధపెట్టటం ఇష్టంలేదు. అందుకు నా మనసంగీకరించలేదు కూడ.

కాని మానాన్నగారి నుండి వచ్చిన లెటరు నా నిర్ణయాన్ని మార్చింది. దాని కాపీకూడ రాస్తున్నాను. చదవండి.

"చిరంజీవి మాధవిని దీవించి వ్రాయునది. ఇక్కడ నేను క్షేమం. అక్కడ నీవు క్షేమముగా వున్నావని తలుస్తాను. నేను నీకు ఇలాంటి లెటరు వ్రాయవలసి వస్తుందని అనుకోలేదు, రాస్తున్నందుకు నేనే సిగ్గుపడుతున్నాను. కాని తల్లీ, నేను తండ్రిని తండ్రిగా బాధ్యత నెరవేర్చవలసిన బాధ్యత నామీద ఉంది. తల్లి మీ అమ్మ పోయిన నాటినుండి నిన్ను కంటికి రెప్పలా పెంచాను. మన వంశంలో ఆడపిల్లలకి పెద్దచదువులు చెప్పించటం లేకపోయినా నేను ధైర్యంచేసి నిన్ను యూనివర్శిటీకికూడ పంపాను. కాని తల్లీ! నాకు నీమీద అపారమైన నమ్మకం ఉంది. ఆ నమ్మకాన్ని నీవు పాడుచేస్తావని అనను. కాని తల్లి మన మున్నున్నది సంఘంలో. ఆ సంఘానికి మనం వెరవాలి. మనం చేసేపని మంచిదయినా దాన్ని అణచుకోవాలి తల్లీ! నీకు ఇలా వ్రాయటానికి కారణం నాకు వచ్చిన ఉత్తరం. అది దీనితో పంపుతున్నాను. చదువు.

"శ్రీ రాజశేఖరంగారికి.

"మీ ముద్దులపట్టి మాధవి రవి అనే వ్యక్తి వల్లో పడింది. వారి మధ్య అనుబంధం పరిమితిమించి రాగాన పడింది. చేతులు కాలక ముందే ఆకులు పట్టుకుంటారని తలుస్తాను. లేకపోతే మీపట్టి, పట్టాతోపాటు పాపాయిని కూడ వెంట తీసుకుని వస్తుంది తెలివు.

ఇట్లు
మీ శ్రేయోభిలాషి.

తల్లీ! ఈ ఉత్తరానికి నేను విలువ ఇవ్వటం లేదు. కాని ఇలాంటివి వచ్చే అవకాశం రానివ్వకూడదు. సాన్నిహిత్యాన్ని అదుపులో ఉంచటం మంచిది. నాకు నీమీదగల నమ్మకాన్ని పదిల పివ్వవని ఆశిస్తాను ఆశీస్సులతో.


నాన్న.

రవిగారూ! చదివారుగా నాన్న వ్రాసిన లెటరు. నాకు ఈలోకంలోఉన్న బంధువు నాన్న ఒక్కడే! ఆయన మనస్సు కష్టపడితే చూడలేను. నన్ను క్షమించండి. నేను ఏనాటికీ మీ స్నేహితురాల్నే. దయచేసి ఇకనుండి నాకు దూరంగా మెలగండి. నన్ను క్షమిస్తారని ఆశిస్తాను. మా నాన్నకోసం మన స్నేహానికి సంకెళ్ళు వెయ్యక తప్పటంలేదు. అది సహజంకూడ. మనుషుల మనసులు మారాలి. వారి ఆలోచనా పరిధులు పెరగాలి. ఇరువురు స్త్రీపురుషులు కలసి మాట్లాడినంత మాత్రాన వారికి సంబంధం అంటకట్టే సమాజం దృక్పథం పెరగనంతవరకూ మనకు, మనలాంటి స్నేహితులకూ ఈ పరీక్షలు తప్పవు. అంతవరకు స్నేహానికి సంకెళ్ళు వేయక చేయగలిగేది లేదు.

మీ స్నేహితురాలు,
మాధవి.

★

# వివాహం



వధువు: చి॥ సౌ॥ ఉషారాణి
(బాక్స్ ఆఫీసు పిక్చర్స్ శ్రీ శారదా ఫిలింస్ - సికింద్రాబాద్ - ప్రొప్రయిటరు. యు. నాగేందర్ నాయుడు కుమార్తె)
వరుడు: చి॥ డి. నరసింహులు
(దండా వెంకటస్వామి కుమారుడు)
వీరికి జూన్ 18 న అతి వైభవంగా వివాహం జరిగింది.
సినీరంగ ప్రముఖులూ, బంధుమిత్రులూ వధూవరులను ఆశీర్వదించారు.

## ఏనుగు బాగుందా?

